# ఖబర్దార్ కేటీఆర్



- మెదక్ ప్రజల మనోభావాలు దెబ్బతిస్తే సహించం - కాంగ్రెస్ పార్టీ అంటేనే త్యాగాల పార్టీ
- బీఆర్ఎస్ హయాంలోనే వేధింపులు - మెదక్ ప్రజలు గాడిదలన్న కేటీఆర్ తమ మాటలు ఉపసంహారంచుకోవాలి
- కేటీఆర్‌పై ఎస్పీ కి పిర్యాదు చేసిన కాంగ్రెస్ నేతల...





**మెదక్ జూలై 10 (ప్రజా స్వరం)** ఖబర్ధార్ కేటీఆర్.. నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు.. మెదక్ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతిసేలా వ్యాఖ్యలు చేసిన కేటీఆర్ తన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహారంచుకోవాలని మాజీ మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్ డిమాండ్ చేశారు. ఇటీవల తెలంగాణ భవన్ లో మెదక్ ప్రజలు గాడిదలన్న కేటీఆర్ వ్యాఖ్యలను ఖండిస్తూ గురువారం కాంగ్రెస్ నేతలు జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు ను కలిసి కేటీఆర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారం పోయినా బిఆర్ఎస్ నేతలకు అహంకారం తగ్గలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే త్యాగాల పార్టీ అని, దేశానికి స్వాతంత్యం తెచ్చింది.. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని వారు గుర్తు చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన వేధింపులకు నేటికీ కాంగ్రెస్ శ్రేణులు పోలీస్ స్టేషన్లు, కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని ఆరోపించారు. మాజీ మంత్రి కేటీఆర్ మెదక్ జిల్లా ప్రజలను గాడిదలతో పోల్చడం సరికాదన్నారు. తెలంగాణ లో మాట్లాడలేని భాషను క్రియేట్ చేసిందే కెసిఆర్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన వైపు సీఎం కృషి చేస్తుంటే ఓర్వలేక బిఆర్ఎస్ శ్రేణులు మతి భ్రమించి మాట్లాడుతున్నారని ఏద్దేవా చేశారు. ధనిక రాష్ట్రం %స్త్రు% ఉన్న తెలంగాణను అప్పుల కుప్పగా మార్చింది బిఆర్ఎస్ సర్కార్ కదా అని వారు ప్రశ్నించారు. మెదక్ ఎమ్మెల్యే మైనం పల్లి ఫ్యామిలీ అంటేనే సేవ చేసే ఫ్యామిలీ అని వారిని విమర్శిస్తే సహించేదిలేదని వారు హెచ్చరించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెపుతామని వారు తెలిపారు. మెదక్ నియోజకవర్గం లో అవినీతి కి పాల్పడి వందల ఎకరాల భూములు, వందల కోట్లు ఎవరు సంపాదించారో మెదక్ ప్రజలకు తెలుసన్నారు.వెనుక పడేసిన మెదక్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు ఎమ్మెల్యే మైనం పల్లి రోహిత్ రావ్ కృషిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ నేతలు శ్రీనివాస్ చౌదరి, బొజ్జ పవన్, , ప్రభాకర్ రెడ్డి, రాజిరెడ్డి, లక్కర్ శ్రీనివాస్ ఆంజనేయులు గౌడ్, ముత్యం గౌడ్, గంగాధర్,రాగి అశోక్, లల్లూ, లక్ష్మీనారాయణ, దుర్గ ప్రసాద్, మహేందర్ రెడ్డి, శంకర్, లింగం, శ్రీకాంత్, బొద్దుల క్రిష్ణ, రమేష్ గౌడ్, బానీ తదితరులు ఉన్నారు.




## బాల కార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించాలి

- జిల్లా వ్యాప్తంగా 8 కేసుల నమోదు
- జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు.



**మెదక్ జూలై 10 (ప్రజా స్వరం)** రాష్ట్రవ్యాప్తంగా జూలై 1 నుండి ఆపరేషన్ ముస్కాన్ ప్రారంభమైన సందర్భంగా పది రోజుల వ్యవధిలో మెదక్ జిల్లాలో అన్ని శాఖల సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్ దిగ్విజయంగా కొనసాగుతుందని, అన్ని శాఖల సమిష్టి కృషితో బాల కార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలిద్దామని జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గురువారం మెదక్ జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం లో ఏర్పాటు చేసిన వివిధ శాఖల సమన్వయంతో సమావేశంలో జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొని సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లాలో ముఖ్యంగా హొటల్లు నందు, ఇటుక బట్టీల నందు, నిర్మాణ పనుల నందు, వ్యాపార సముదాయాల నందు పనిచేస్తున్న బాల కార్మికులను గుర్తించి వారిని తల్లిదండ్రులకు గాని సంరక్షణ గృహాలకు కానీ చేర్చి యజమానులపై తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా పిల్లల బాల్యం బడులకు అంకితం కావాలని, కార్మికులుగా కర్షకులుగా కొనసాగరాదని సూచించారు. ఇప్పటి వరకు జిల్లాలో 41 మంది బాలలను రక్షించి తల్లిదండ్రులకు, సంరక్షణ స్థలాలకు చేర్చడం జరిగిందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 8 కేసులను నమోదు చేసినట్లు, బాల కార్మికులను పనిలో ఉంచుకుంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమం నెల రోజుల పాటు నిర్వహించనున్నట్లు అన్ని శాఖల సమిష్టి కృషితో కొనసాగాలని ప్రతి రోజు జిల్లాలోని అన్ని మండల కేంద్రాలను గ్రామాలను సందర్శిస్తూ బాల కార్మికులను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ మధు సుధన్ గౌడ్, సీడీపీఓ కరుణ శ్రీ, చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఉప్పలయ్య, హెల్త్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, లేబర్ డిపార్ట్మెంట్, ఎన్జీవోస్ సభ్యులు, రెండు డివిజన్ లకు చెందిన ఆపరేషన్ ముస్కాన్ టీం లు పాల్గొన్నారు.

## దక్ష స్కూల్‌లో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు



**శామీర్ పేట జులై10(మ(ప్రజా స్వరం):** గురు బ్రహ్మ, గురు విష్ణు గురు దేవో మహేశ్వర,గురు శక్చత్ పరబ్రహ్మ తస్మెయా గురువేయ నమహా. అజ్ఞాన చీకటి నుండి సమస్త మానవాళికి సుజ్ఞాన ప్రకాశసిద్ధి వైపు నడిపించేది గురువు. తల్లితండ్రుల తరువాత పిల్లలకు జ్ఞానం వైపు నడిపించేది గురువు. వ్యాస మహర్షి ని గురువుగా సంభోదిస్తూ జరుపుకునేదే గురుపౌర్ణమి. ఈ సందర్భంగా ఆలియాబాద్ మున్సిపల్ పరిధిలోని మజీద్ పూర్ లోని దక్ష స్కూల్ డైరెక్టర్ శివశంకర్ అధ్యర్యంలో కుంగ్ ఫు విద్యార్థులు గురుపౌర్ణమి ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ శివశంకర్ ను విద్యార్థులు శాలువాలతో సన్మానం చేసి గురుభక్తి ని చాటారు. ఈ సందర్భంగా శివశంకర్ విద్యార్థులకు ఆశీర్వదిస్తూ జీవితంలో అనుకున్న లక్ష్యాలను సాధిస్తూ ముందుకు సాగుతూ తల్లితండ్రులకు, గురువులకు, దేశానికి మంచి పేరు తేవాలని కోరారు.

## మోత్కూర్ తాసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించిన రైతులు

యాదాద్రి మోత్కూర్ తాసిల్దార్ కార్యాలయాన్ని ఎడ్లబండ్లతో రైతులు ముట్టడించారు.ద

ఇసుక రవాణాకు ఎడ్లబండ్లకు అనుమతి ఇవ్వాలని కోరుతూ.. ఎడ్లబండ్లను తీసుకువచ్చి తాసిల్దార్ కార్యాలయం ముందు పెట్టి నిరసనకు దిగారు. కోర్టు స్టే ఉన్నప్పటికీ, ఇసుక ట్రాక్టర్లకు అనుమతి ఇవ్వడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేసారు.

## గురు పౌర్ణమి సందర్భంగా గురువులకు సన్మానం





**మెదక్ జూలై 10 (ప్రజా స్వరం)** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురు పౌర్ణమి వ్యాస పౌర్ణమి పురస్కరించుకుని గురువారం బీజేపీ ఆధ్వర్యంలో మెదక్ పట్టణంలో ప్రముఖ ఆలయ పూజారి కాకులవరం మధుసూదన్, మెంగని నారాయణని, కరాటే మాస్టర్ మల్లూరి నాగేష్, యోగా శిక్షకురాలు టి.దివ్య, మాజీ ఉపాధ్యాయులు శివ నంది నారాయణ, స్వర్ణకార సంఘం అధ్యక్షుడు బ్రహ్మం, ఎస్ బి టైలర్ లక్ష్మీనారాయణ మాజీ జిల్లా అధ్యక్షుడు, కామారెడ్డి జిల్లా ప్రభారి గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యం లో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురు పౌర్ణమి, వ్యాస పౌర్ణమి నీ హిందువులు అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తారాని అన్నారు. ఆషాడశుద్ధ పౌర్ణమి రోజు ను గురు పౌర్ణమి గా భావిస్తూ గురువులకు సత్కరించుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ రోజు వారి ఆశీర్వాదం తీసుకోవడం హైందవ సంప్రదాయం తమ కుల వృత్తులకు ఇతరుల జీవితాలకు మార్గదర్శకాలు చేస్తూ ఇతరులకు ఆదర్శంగా ఉన్నటువంటి వారికి సమాజ సేవలు చేసే కూడా సన్మానించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా మెదక్ జిల్లా అధ్యక్షుడు గడ్డం కాశీనాథ్, ప్రోగ్రాం కో.ఆర్డినేటర్ కల్కి నాగరాజ్, పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్, అల్లం మధు, మండల అధ్యక్షుడు రంజిత్ రెడ్డి, బుద్ధి ఆంజనేయులు పాల్గొన్నారు

## గురువుల కృషి వల్లనే విద్యార్థులు భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగగలరు

- సెయింట్ మేరీస్ సెంట్రల్ స్కూల్లో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు




**శామీర్ పేట జూలై 10(ప్రజా స్వరం) :** తుర్కపల్లిలోని సెయింట్ మేరీస్ సెంట్రల్ స్కూల్లో గురువారం గురుపౌర్ణిమను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, గురువుల ప్రాముఖ్యత, విద్యార్థుల జీవితంలో వారి పాత్ర గురించి విద్యార్థులకు అవగాహన కలిపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తిరుపతి రెడ్డి హాజరై గురువు యొక్క పాత్రను వివరిస్తూ, విద్యార్థులు తమ గురువుల పట్ల కృతజ్ఞతాభావంతో ఉండాలన్నారు. పాఠశాల కరస్పాండెంట్ వరప్రసాద్ రెడ్డి విద్యార్థులకు గురుపౌర్ణిమ యొక్క అర్థం, ప్రాముఖ్యతను వివరించారు. గురువులు మాత్రమే విద్యనే కాదు, మంచి నైతిక విలువలూ నేర్పుతారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ గురువులకు పుష్ప గుచ్ఛాలతో సన్మానించి, ఆశయభరితమైన పద్యాలతో, నృత్యాలతో, గీతాలతో గురుపౌర్ణిమ వేడుకలను మరింత అర్థవంతంగా తీర్చిదిద్దారు. గురువుల పట్ల గౌరవాన్ని చాటుతూ, వారు అందించిన మార్గదర్శకతకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ గ్రేస్ రెడ్డి, గౌసియా పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచారు. వారు గురువుల కృషి వల్లనే విద్యార్థులు భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగగలరని తెలియజేశారు.

## గురు పౌర్ణమి మహోత్సవంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి





**మేడ్చల్ (ప్రజాస్వరం)** మేడ్చల్ మున్సిపల్ పరిధి లో ఓం షిరిడి సాయి సంస్థాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన గురు పౌర్ణమి వేడుకల్లో డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. లిభజన మండలి సభ్యులతో కలిసి భజన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దుర్గం శివ శంకర్ ముదిరాజ్,మేడ్చల్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఉదండపురం సత్యనారామణ,మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ,మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి,మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అధ్యక్షులు గోమారం రమణా రెడ్డి,ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ గోమారం బాల్ రెడ్డి,మేడ్చల్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లవంగు రాకేష్ వంజరి,మేడ్చల్ మున్సిపాలిటీ ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షులు గుండ శ్రీధర్ కురుమ,మేడ్చల్ మున్సిపాలిటీ ఎస్ సి సెల్ అధ్యక్షులు దండు శ్రీకాంత్ (చింటు),మేడ్చల్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ చీర్ల రమేష్ కురుమ,మేడ్చల్ పట్టణ మాజీ ఉప సర్పంచ్ మర్రి నర్సింహ్మా రెడ్డి,మేడ్చల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు నడికొప్పు నాగరాజు (చాపరాజు) ముదిరాజ్,రొయ్యపల్లి మల్లేష్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామన్న గారి సంతోష్ గౌడ్,ధాత్రిక లింగం వంజరి,బర్ల సంతోష్ ముదిరాజ్,నడికొప్పు బాల మల్లేష్ ముదిరాజ్,రమణా రెడ్డి,బట్టు మధు,సల్ల వెంకటేష్ యాదవ్,గర్దాస్ నరేందర్,దాత్రిక రజిని లింగం,ఆరే గీతా మధుకర్ మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మూడు నెలలు వేతనాలు లేక ఇబ్బందుల్లో డిగ్రీ కాంట్రాక్టు లెక్చరర్లు



**మెదక్ జూలై 10 (ప్రజా స్వరం)** తెలంగాణ రాష్ట్రంలో 121 ఈ కళాశాలలో పని చేస్తున్న 459 డిగ్రీ కాంట్రాక్ట్ లెక్చరర్స్ వేతనాలు గత మూడు నెలలుగా లేకపోవడంతో ఆర్థికంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గురువారం ఒక ప్రకటనలో టీజీడీసీఎల్ఏ రాష్ట్ర అధ్యక్షులు వినోద్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంట్రాక్ట్ లెక్చరర్స్ చేస్తున్న వేతనాలు రాకపోవడంతో ఆర్థిక ఇబ్బందుకు ఎదుర్కోవడం జరుగుతుందని అన్నారు. ఇదే సమయంలో పిల్లల స్కూలు, కాలేజీ ఫీజులు, ఇతర ఖర్చులు ఉండడంతో చాలా సమస్యలు ఎదుర్కొంటున్నామని అన్నారు. వేతనాలకు సంబంధించి బడ్జెట్ అందుబాటులో ఉన్నప్పటికీ గత 25 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం ఇచ్చే రెన్యువల్ జీవో ఈ సంవత్సరం ఇప్పటికి రాకపోవడంతో ఖజనా శాఖ అధికారులు కాంట్రాక్టు లెక్చరర్ ల వేతనాలకు సంబంధించిన బడ్జెట్ బిల్లును రిటర్న్ చేస్తున్నారని అన్నారు. కావున వెంటనే రెన్యువల్ జీవో విడుదల చేయాలని ఆర్థిక శాఖ ఫైనాన్స్ సెక్రటరీ సందీప్ సుల్తానియా ను టీజీడీసీఎల్ఏ రాష్ట్ర అధ్యక్షులు వినోద్ కుమార్ విన్నవించుకోవడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని నెల, నెల వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.

